# పాఠాలకు పరిచయం

ఈ గైడులోని ఎనిమిది పాఠాలు – రక్షణకు ఏమి చేయాలో నేర్చుకునేవారి ఆరంభ పఠనానికి ముఖ్యమైనవిగా ఉపయోగపడతాయి. అయినా, మొదటి మూడు పాఠాల్లో ఉన్న విషయాలను విద్యార్థి గ్రహించి విశ్వసించినట్లు ఉపాధ్యాయుడు (ఉపదేశకుడు) తెలుసుకుని ఉండవచ్చు. ఆ కారణాన్నిబట్టి "రక్షణ" అనే అంశంమీద నాల్గవ పాఠంనుండి ప్రారంభింపమనవచ్చు.

మత సంబంధమైన సంగతులు సున్నితమైనవి కాబట్టి, తరువాత పఠనానికి అవసరమైన పాఠాలతో పునాదులు వేయడం కొన్ని సార్లు ముఖ్యమై ఉంటుంది. రక్షింపబడడానికి ఒకడు ఏమి చేయాలో ఆరంభ పాఠాలు ఏ విధమైన సందేశాన్ని కలిగియుండకపోవచ్చు కాని, వెనుక చరిత్ర (background)లోని సత్యాలు గ్రహించ నట్లయితే, అవి తరువాత బైబిలులోని సత్యాలను బోధించేటప్పుడు అర్థం కాని విషయాలను తెలుసుకునేందుకు విద్యార్థికి తర్ఫీదు నివ్వడంలో సహాయం చేస్తాయి.

పాఠాలలో దేనినీ చెప్పకముందే వాటిని ఏ క్రమంలో చెప్పాలనుకున్నాడో తెలుసుకోడానికి బోధకుడు పాఠాలన్నింటితో బాగా పరిచయం కలిగి ఉండాలి. ఈ గైడులో ఉన్న ఎనిమిది పాఠాలు ఆలోచనా సరళిని అభివృద్ధి చేయడానికి తోడ్పడతాయి

పాఠం 1. "పాప మరణముల యొక్క మూలమేమి?" దేవుడు తన మంచి సృష్టిని శాపానికి లోనుచేయడానికి ఏదెను తోటలో ఏమి సంభవించింది అనేది యిందులో చెప్పబడింది. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను ఆదాము హవ్వలు తినుట ద్వారా, పాపం లోకములోనికి ప్రవేశించింది, ఆ వృక్ష ఫలాన్ని తినడంతో మంచి చెడ్డల తెలివికి నరులు పరిచయమయ్యారు అనేదాన్ని ఉపదేశకుడు ఈ పాఠంలో చూపించ గలడు. అయితే శిశువులు పాపులుగా జన్మించలేదు లేదా మంచిచెడ్డల తెలివితో వారు జన్మింపలేదు. ఈ తెలివిని వారు తరువాత జీవిత అనుభవంలో పెంపొందించుకుంటారు.

పాఠం 2. "దేవుని సంకల్పమేమి?" అనేది – అబ్రాహామును గొప్ప జనముగా చేసి, భూలోకమందలి సకల జనములను అతని సంతానం ద్వారా ఆశీర్వదించడం దేవుని సంకల్పమై యున్నదని తెలుపుతుంది. ధర్మశాస్త్రం ద్వారా దేవుడు లోకమంతటిని దీవించాలని ఎన్నడు సంకల్పించలేదని ఉపదేశకుడు చెప్పవచ్చు (పైగా దీవెనకు బదులు అది శాపాన్ని తెచ్చింది). అయితే, ఆకాశమును భూమియు సృజింపకముందే, (మన పాపములకొరకు) తన కుమారుని మరణము ద్వారా మానవ జాతిని దీవించాలని ఆయన ఏర్పరచుకున్నాడు. ధర్మశాస్త్రంయొక్క ఉద్దేశము మానవాళిని ప్రభువైన యేసు వద్దకు తీసికొని రావడం, ఇప్పుడు క్రీస్తునందలి విశ్వాసము వెల్లడియైనందున, మనము యిక ఎన్నడును ధర్మశాస్త్రం క్రింద ఉండము. కాని యేసు క్రీస్తు చేసిన క్రొత్త నిబంధన క్రింద ఉన్నాం.

పాఠం 3. "నరునికి యేసు నూతన మార్గమైయున్నారా?" అనేది, జంతు బలులతో కూడిన ధర్మశాస్త్రము కాక, మానవాళికి ప్రభువైన యేసు రక్షణమార్గమైయున్నారు. ఈ మార్గం యెరూషలేములో మొదట ప్రకటితమై లోకమంతటా వ్యాపించవలసియుంది. క్రీస్తు యొక్క సిలువ మరణానికి ప్రతిబింబంగా జంతు బలులను దేవుడు ఏర్పాటు చేశాడని ఉపదేశకుడు చూపించవచ్చు. ఆయన మరణానంతరం, యెరూషలేములో ఆరంభించి లోకమంతటికిని నూతన మార్గము ప్రకటించబడింది. సమస్త జనులకు, అన్ని కాలాల్లోను పాపక్షమాపణ అవసరమైయున్నదనే మార్గం యెరూషలేములో ప్రకటింపబడింది.

పాఠం 4. "నీవు రక్షించబడ్డావా?" అనేది, ప్రభువైన యేసు రక్తంచే ప్రసాదింపబడే పాపక్షమాపణను పొందడానికి ఏం కావాలో తెలుపుతోంది. యేసును గూర్చి బోధింపబడిన వారు, ఆయనయందు విశ్వసించినవారు, ఆయన కొరకు బ్రదకడానికి తీర్మానించుకొన్నవారు, ఆయనయందలి తమ విశ్వాసాన్ని ఒప్పుకొన్నవారు, ఆయనతో బాప్తిస్మమందు పాతిపెట్టబడినవారైతే, తమ పాపములనుండి వారు రక్షింపబడుదురు. ప్రభువైన యేసు రక్తం ద్వారా పాపక్షమాపణ క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారికే. క్రీస్తులో ఉన్నవారందరు క్రీస్తు సంఘమనే అతని ఏక శరీరములో ఉన్నవారే.

పాఠం 5. "క్రీస్తు సంఘాన్ని గూర్చి బైబిలు ఏమి చెప్పుతోంది?" అనేది – క్రైస్తవులందరితో కూడింది క్రీస్తు సంఘమని చెప్పుతుంది. విశ్వాసుల ఈ సముదాయానికి ప్రభువైన యేసు నిర్మాత, పునాది, శిరస్సు మరియు రక్షకుడైయున్నాడు. వారిపై శిరస్సుగా, తన శరీరము ఏకమయ్యిందిగాను, విభజన లేకుండ అన్యోన్యంగా ఉండాలని ఆయన కోరుకుంటాడు. వారిపట్ల ఆయనకున్న ప్రేమాతిశయమునుబట్టి, కళంకమైనను, ముడుతయైనను లేక పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను వారు తన యెదుట నిలిచి ఉండాలని వారికొరకు ఆయన మృతిబొందారు.

పాఠం 6. "క్రీస్తు సంఘం యొక్క నిర్వహణ ఏమైయుంది?" మొత్తంమీద ప్రభువైన యేసు శిరస్సై, పన్నిద్దరు అపొస్తలులు మరియు క్రొత్త నిబంధన ప్రవక్తలు ఎన్నడు మారని సంఘ నిర్వాహకులుగా ఉన్నట్టు సూచిస్తుంది. స్థానిక సంఘాలలో సేవ చేసేవారు పెద్దలు (బిషప్పులు, పాష్టర్లు అని కూడా వీరు పిలువబడతారు), పరిచారకులు, సువార్తికులు, ఉపదేశకులు, మరియు సభ్యులు. వీరందరికిని వారి వారి కర్తవ్యాలు యోగ్యతలు ఉంటాయి.

పాఠం 7. "అంగీకారయోగ్యంగా నీవు దేవుని ఆరాధిస్తావా?" అనేది, తనను ఆరాధించడంలో దేవుడు కోరుకునే సంగతులను తెలియజేస్తుంది. దేవునికి అంగీకారమైన విధంగా ఆత్మతోను సత్యముతోను సంఘం ఆయనను ఆరాధించాలని ఉపదేశకుడు చూపగలడు. ఆరాధనలో ఆయన కోరేవి ఏవో వాటిని దేవుడు మనకు దయచేశాడు. మనం చేయాలని ఆయన మనకు ఆజ్ఞాపించినవాటితో దేనిని చేర్చకూడదు, దానినుండి మరేదియు తీసివేయకూడదని ఆయన మనలను అడుగుతున్నాడు.

పాఠం 8. "నీ నిత్య గమ్యమేమైయుంది?" అనేదానిలో క్షమింపబడిన పాపులు, క్షమింపబడని పాపులు అనే కేవలం రెండు రకాలైన జనులున్నారనే సత్యం చెప్పబడింది.

దేవుని ప్రమాణాలను అందరు అతిక్రమించినందున అందరు పాపులే. క్షమింపబడని పాపుల గతి వేదనాకరంగా, నిత్య శిక్షగా ఉంటుంది, క్షమింపబడిన పాపికి పరలోకంలో దేవునితో నిత్య సంతోషం కలుగుతుంది. క్షమింపబడినవారు దేవునికి విధేయులైనవారు. దేవుని చిత్తానుసారం మనుష్యుడు కనుపరచు ప్రతిక్రియమీద అతని అంతిమ గమ్యం ఆధారపడియుంది.

**ఆలోచనలు**

ఈ ఎనిమిది పాఠాలను సరిగా బోధించి – పరిచయం చేసినప్పుడు తన రక్షణ ప్రభువైన యేసుపై ఆధారపడియుందనియు, మరియు ఆయన చిత్తానుసారంగా ఆయన యందలి విశ్వాసంతో జీవించాలనియు గ్రహించే స్థితి విద్యార్థికి కలుగుతుంది. ప్రభువైన యేసు యొక్క అధికారము, దేవుని కృప, దేవుని ప్రేమ, దేవుని కుమారుడుగా ప్రభువు గౌరవించబడాలనే అవసరత, ప్రభువైన యేసుతో వ్యక్తిగతమైన బాంధవ్యాన్ని నెలకొల్పు కోవాలనే అవసరము అనేవాటిని నొక్కి చెప్పని ఏ బోధనయైనా, ఒక ఉపదేశకునికి ఉండవలసిన లక్ష్యాన్ని కుంటుపరుస్తుంది.

ఈ గైడులో ఉన్న ఎనిమిది పాఠాలను ఉపదేశకుడు బాగా తెలుసుకున్నాక తాను నిర్వహించబోయే పాఠంమీద దృష్టి నిలపాలి. ఈ పాఠాన్ని బాగుగా పఠించిన పిమ్మట, దానిలో ఉన్న అంశాలన్నింటితో ఇంకా ఎక్కువగా అలవాటుపడాలి. లేఖనాలన్నిటిని చూచి, ఆ పాఠంతో అవి ఎలా సంబంధం కలిగియుంటాయో తెలిసికోవాలి. ఇదంతా అయిన తరువాత, పాఠంలోని ప్రతి భాగాన్ని పరిచయం చేయడానికి సిద్ధమౌతాడు.

ప్రతి పాఠాన్ని సిద్ధపరచడానికీ దాన్ని పరిచయం చేయడానికీ సహాయపడడానికీ ఈ క్రింది మూల వస్తువు ఉపదేశకునికి యివ్వబడింది. టీచర్స్ గైడులో చూపించిన తీరులోనే ఉపాధ్యాయుడు అనుసరించవలసిన అవసరంలేదు. అయితే ఉపదేశకుడు ప్రతి పాఠాన్ని పరిచయం చేయక మునుపు, టీచర్స్ గైడులో ఉన్న విషయాన్ని గ్రహించడానికి కావలసిన సమయాన్ని తీసికోవాలి.